అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 23 జనవరి 2026 పేజీలు : 04



# వారానికోసారి నీళ్లు.. అదీ అరకొరగానే..!




❖ అస్తవ్యస్తంగా నీటి సరఫరా వ్యవస్థ ❖ పర్యవేక్షణ లోపమే కారణం

❖ అధికారుల తీరుపై హిందూపురం ప్రజల ఆగ్రహం

**హిందూపురం టౌన్ జనవరి 22 ప్రభాతవార్త**

**హిందూపురం పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు వేసవితో పని లేకుండా సర్వసాధారణమైపోయాయి. వేసవి రాకముందే పట్టణంలో నీటి ఎద్దడి తీవ్రరూపం దాలుస్తోంది. హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో నీటి సరఫరా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు.**

ఏడు నుంచి పది రోజులకు ఒకసారి మాత్రమే నీటిని వదులుతున్నారని, ఆ వచ్చే నీరు కూడా అరగంట లేదా గంట కంటే ఎక్కువ రావడం లేదని స్థానికులు వాపోతున్నారు. దీంతో దైనందిన అవసరాలకు కూడా నీరు చాలక ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తోంది. ఒక్కో ట్యాంకర్‌కు వందల రూపాయలు వెచ్చించలేక మధ్యతరగతి, పేద కుటుంబాలు నానా అవస్థలు పడుతున్నాయి. నీరు ఎందుకు రాలేదని ప్రజలు అడిగితే పైపులైన్ల లీకేజీలు, మోటార్ల మరమ్మతుల సాకుతో కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నీరు వస్తున్నా, మరికొన్ని ప్రాంతాల్లో చుక్క నీరు కూడా రావడం లేదు హిందూపురం పట్టణంలోని దశరథ రామయ్య కాలనీ హైదరాబాదు లే అవుట్ తదితర ప్రాంతాలలో పది రోజులైనా నీరు రావడం లేదు మున్సిపల్ చైర్మన్, కమిషనర్ పట్టణ వాసులకు సరిపడా నీటిని అందించాలని పలుమార్లు ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఇది నెరవేరడం లేదు దీనికి నీటి సరఫరా విభాగానికి సంబంధించి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపమే కారణమని పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. ఆరు నెలలకోసారి ఇష్టానుసారంగా ఫిట్టర్లను మార్చడం, వాటర్ మ్యాన్లను మారుస్తుండడంతో వారికి కూడా ఆయా ప్రాంతాలపై పూర్తిగా అవగాహన లేకపోవడంతో నీటి సమస్య తలెత్తుతోంది. ఇదంతా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున దృష్టికి పోకుండా కిందిస్థాయి అధికారులే మేనేజ్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వేల రూపాయలు మున్సిపల్ వాటర్ చార్జీలు కడుతున్నప్పటికీ సరిగా నీరు అందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి నీటి సరఫరా వ్యవస్థను సరిదిద్ది అన్ని ప్రాంతాలకు నిరంధించాలని కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున వివరణ హిందూపురం పట్టణవాసులకు నీరు అందించేందుకు సరిపడనీరు పుష్కలంగా ఉందని అయినప్పటికీ సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లు తేలితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా హిందూపురం మున్సిపాలిటీలో ప్రజలకు నీటి సమస్య తదితర సమస్యలపై ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉందని నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఏళ్ల కల ఈ రోడ్డు నిర్మాణం.. దాన్ని పూర్తి చేశాం

- ఇచ్చిన మాట నెరవేర్చామన్న ఎమ్మెల్యే పరిటాల సునీత
- కె.జి.కుంటపి.ఆర్.కొట్టాలఎగువపల్లి రోడ్డు నిర్మాణ పనుల్ని పరిశీలించిన సునీత
- గత ఐదేళ్లలో ఈ రోడ్డును విస్మరించారన్న ఎమ్మెల్యే సునీత



రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, జనవరి 22 ప్రభాతవార్త**

రామగిరి మండలం కె.జి.కుంట పి.ఆర్.కొట్టాల ఎగువపల్లి రోడ్డు నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని.. దాని నిర్మాణం పూర్తి చేశామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. కొత్తగాదిగకుంట గ్రామం నుంచి వయా పి.ఆర్ కొట్టాల గ్రామం మీదుగా కర్ణాటక రాష్ట్ర సరిహద్దులోని ఎగువపల్లి గ్రామం వరకు 3కోట్ల నాబార్డ్29 నిధులతో నిర్మించిన 6.4 కిలోమీటర్ల బీ.టీ రోడ్‌ను, కొత్తగాదిగకుంట పి.ఆర్.కొట్టాల రోడ్డు నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మీదుగా పి.ఆర్ కొట్టాల ఎగువపల్లి రోడ్డు వరకు 50లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన 850మీటర్ల సిసి రోడ్లను ఆమె స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడి రోడ్డు పనుల గురించి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. గతంలో అనంతపురం నుంచి పేరూరు, పావగడ వెళ్లే బస్సు సర్వీసులు కొత్తగాదిగకుంట, పి.ఆర్.కొట్టాల మీదుగా ఎగువపల్లికి వెళ్లి అక్కడి నుంచి పేరూరు, పావగడకు వెళ్లేవన్నారు. అయితే పి.ఆర్.కొట్టాల రోడ్డు సౌకర్యవంతంగా లేకపోవడంతో బస్సు సర్వీసులు ఈ మార్గంలో కాకుండా కొత్తగాదిగకుంట నుంచి డైరెక్ట్ గా ఎగువపల్లికి వెళ్లేవన్నారు. దీని వలన పిఆర్ కొట్టాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అందుకే గత టీడీపీ ప్రభుత్వంలోనే ఈ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అప్పట్లో మట్టి రోడ్డు కూడా వేశామన్నారు. కానీ వైసీపీ నాయకులు అధికారంలోకి రాకముందు ఈ రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ గత ఐదేళ్లలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం వలన గ్రామస్థులు ఇబ్బంది పడ్డారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం రాగానే గత ఏడాది జనవరి 31న ఈ రోడ్డు పనులకు భూమి పూజ చేశామన్నారు. ప్రస్తుతం ఈ పనులు పూర్తి అయ్యాయని.. ఏళ్ల కల ఇప్పుడు సాకారమయిందని ఆమె అన్నారు. పిఆర్ కొట్టాల ప్రజలకు ప్రయాణానికి ఇక ఎలాంటి ఇబ్బంది ఉండదని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# హర్ హిందూ కో అయోధ్య రామ్. ..

- గోరంట్లలో ఆదరహోలా అయోధ్య రాముని రథయాత్ర...
- ఎవరి నూట విన్న జైశ్రీరామ్.. ఎవరి చేత చూసినా కాషాయ జెండా రెపరెపలు...
- చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ రథయాత్ర...
- పాల్గొన్న రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్, చత్రపతి శివాజీ కమిటీ అధ్యక్షులు జి ఎం సురేష్, ఆర్ఎస్ఎస్ దేవి స్వామి



రథయాత్రలు పూజలు అందుకుంటున్న శ్రీ రాముడు.



విద్యుత్ దీపాలలంకరణలో రథయాత్ర

**గోరంట్ల జనవరి 22 ప్రభాత వార్త**

రామ లక్ష్మణ జానకి జై బోలో శ్రీ రామ్ కి అనే నినాదాలతో మార్మోగిపోయాయి గోరంట్ల పట్టణ పురవీధులు. అయోధ్య రామ జన్మభూమి లో రాముని ప్రతిష్ట జరిగి రెండు సంవత్సరాల పూర్తి చేసుకున్న నేపథ్యంలో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గోరంట్ల పట్టణంలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ వీధుల్లో రథయాత్ర సాగింది. గోరంట్ల మండల కేంద్రంలో గురువారం సాయంత్రం భారీ ఎత్తున శ్రీరాముని రథయాత్ర కాషాయ కండువాల మధ్య జైశ్రీరామ్ నినాదాలతో పట్టణ వీధులు మారి ముగిపోయాయి. ఈ వేడుకల్లో శ్రీ సత్య సాయి జిల్లా రెడ్డి క్రాఫ్ట్ సొసైటీ అధ్యక్షులు కార్యక్రమాల నిర్వాహకులు జిఎం సురేష్, డాక్టర్ దేవి స్వామి, నిమ్మల విద్యాధరణి, మేదర శంకర, జవులి లక్ష్మి నారాయణ, తదితర ప్రముఖుల మధ్య రథయాత్ర కొనసాగింది. గోరంట్ల పట్టణ చివర మరువ ఆంజనేయస్వామి ఆలయంలో పూజల అనంతరం విజయ్ కుమార్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి బస్టాండ్ వద్ద వరకు ఈ యాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తాదులు అడుగడుగునా పట్టణ పురవీధుల్లో రథయాత్రగా సాగుతున్న వ్రతం లోని శ్రీరాముని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ వెంకటేష్, రాణా ప్రతాప్ సింగ్, జీనం వాండ్లపల్లి శ్రీనివాసులు, కొర్రు ఆంజనేయులు, ఈశ్వర్ రెడ్డి, వెంకటాచలం, ముద్దు కృష్ణ, మణికంఠ, కాటేపల్లి నరేష్, రుషభ, చలపతి, కావేరి, నాగమణి, శంకర, శ్రీశైలం శ్రీనివాసులు, సురేష్, నరేష్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న యువత, హిందూ బంధువులు.

# రహదారి భద్రత ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత

- వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్

**అనంతపురం కలెక్టరేట్ జనవరి 22 ప్రభాతవార్త**

రహదారి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. గురువారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని మున్సిపల్ కార్యాలయం నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని ఇంచార్జి జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణుచరణ్, ట్రైనీ ఐపీఎస్ అశ్విన్ మనిదీప్, డిటిసి వీర్రాజు, ఆర్డీఓ కేశవనాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు మరియు క్రమశిక్షణను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లాలో 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత 21 రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 96 అవగాహన సదస్సులు నిర్వహించారని, ఇందులో సుమారు 5 వేల మంది విద్యార్థులు, 2 వేల మందికి పైగా డ్రైవర్లు, వాహనదారులు మరియు ప్రజలు పాల్గొన్నారన్నారు. రవాణా శాఖ అధికారులు జిల్లాలో 37 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, వాటికి అవసరమైన మరమ్మతులు మరియు ఆడిటింగ్ పూర్తి చేశారన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని వారిపై సుమారు 2 వేల కు పైగా కేసులు నమోదయ్యాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ కింద 30 నుండి 35 వరకు ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశారని, డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా కంటి పరీక్షలు మరియు రక్త పరీక్షలతో కూడిన హెల్త్ క్యాంపులను రవాణా శాఖ ఏర్పాటు చేసిందన్నారు. రహదారి భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిటిసి వీర్రాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సంవత్సరం సుమారు 360 మంది రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, మరణిస్తున్న వారిలో ఎక్కువ మంది 18 నుండి 25 ఏళ్లలోపు యువత ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వంటి చిన్నపాటి అజాగ్రత్తలే ప్రాణాంతకమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ సురేష్ నాయుడు, డిఎస్పీ మహబూబ్ భాష, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, రవాణా శాఖ అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ చేపట్టిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్

# హెల్మట్ ధరించండి మీ ప్రాణాలను కాపాడుకోండి

- రహదారి భద్రత మాసోత్సవాల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



రహదారి భద్రత మాసోత్సవాల్లో మా ట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, జనవరి 22 ప్రభాతవార్త**

రహదారి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యా లయంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగ ంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు, వాహణ దారులకు, బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్ర మానికి ఎమ్మె ల్యే క ందికుంట వెంకట ప్రసాద్, జిల్లా రవాణా శాఖ అధికారి కరుణాసాగర్‌రెడ్డి, స్థానిక డిఎస్పీ శివనారాయణ స్వామి, ఆర్టిఓ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ మాట్లా డుతూ.. రహదారి ప్రమాదాల్లో ఎక్కువగా యువత రపాణాలు కోల్పోతు న్నారని, ఒకరు చేసిన పొరపాటు వల్ల మరొక రు బలవుతూ కుటుంబ సభ్యులకు వేదన మిగులుస్తున్నారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్స్ జంపింగ్‌లు నేర మన్నారు. హెల్మెట్ ధారణతో ప్రాణానికి రక్షణ, సెల్‌ఫోన్ మాట్లాడుతూ.. వాహనాలు నడపవ ద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు, రహదారి భద్రతలు, నియమాలు తప్పనిసరిగా పాటించాల న్నా రు. రహదారి భద్రత నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాల న్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి కరుణాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఈ నెల 1 నుంచి 31వ తేది వరకు 37వ జాతీయ రహదారి భద్రత మాసో త్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. అందులో భాగంగా కదిరిలో నిర్వహిం చా మని, గత ఏడాది 527 రోడ్డు ప్రమాదాలు జరిగితే అందులో 172 ద్విచక్ర వాహన ప్రమాదాలు జరిగాయని, హెల్మెట్ ధరించకుండా 122 మంది మరణించారన్నారు. ప్రతి ఒక్క రు. హెల్మెట్ ధరించి కుటుంబానికి భద్రతగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి కరుణాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ అధి.కారి డిఎం.వరప్రసాద్, అసిస్టెంట్ మోటర్ వెహికల్ అధికారి రాజేష్, బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్, వాల్మీకి విద్యా సంస్థల చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి, ఎస్‌టి ఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.స్మిత, కదిరి పట్టణంలోని వివిధ వాహనాలకు సంబంధించిన నాయకులు, ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు, యజమానులు, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హెల్మెట్ ధరించి వాహనదారుల ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా రవాణా అధికారి కరుణాసాగర్‌రెడ్డి

# విదర్భాను ఆదుకున్న వైవి రాథోడ్

- తొలిరోజు 267 పరుగులు సాధించిన విదర్భ జట్టు
- టోర్నీని ప్రారంభించిన మాంఛూ ఫెర్రర్
- హాజరైన సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్



ఆంధ్ర-విదర్భా జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్



మ్యాచ్‌ను వీక్షిస్తున్న మాంఛూ ఫెర్రర్, సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

**అనంతపురం సిటీ, జనవరి 22 ప్రభాతవార్త**

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా జరుగుతున్న ఆంధ్ర-విదర్భా జట్ల మధ్య బిసిసిఐ రంజి ట్రోఫీ మ్యాచ్‌లో తొలిరోజు విదర్భా జట్టు సెంచరీ సాధించి వైవి.రాథోడ్ ఆధుకున్నారు.

తొలుత టాస్ గెలిచిన విదర్భా జట్టు బ్యాటింగ్‌ను ఎంచుకుంది. విదర్భా జట్టు ప్రారంభంలోనే 45 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి క్లిష్ట పరిస్థితిని ఎ దుర్కొంది. మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ వైవి.రా థోడ్ నిలకడగా రాణించి 176 బంతుల్లో 12 ఫోర్లతతో 104 పరుగుల ను చేశారు. అతనికి తోడుగా బిజి మల్కండే 50 బంతుల్లో 6 ఫోర్లతో 36 పరు గులు చేశారు. ఆంధ్రజట్టులో ఏఎస్ఎన్ రాజు, నాలుగు వికెట్లు తీసి విదర్భ ను కట్టడి చేశారు. అదే విధంగా ఆంధ్ర భౌలర్లు నితీష్‌కుమార్‌రెడ్డి, సాయితేజ, సౌరబ్ కుమార్‌లు ఒక్కొ వికెట్‌ను తీశారు. ఆట ముగిసే సమయానికి 41 ఓవర్లలో 7 వికెట్లు కోల్పో యి 267 పరుగులతో విదర్భా జట్టు కొనసాదగుతోంది. అంతకు ముందు ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ హాంఛూ ఫెర్రర్ ఇరు జట్లతో కలిసి గ్రూప్ ఫోటోలో పాల్గొని రింగ్ ద్వారా మ్యాచ్‌ను ప్రారంభించారు. సత్యసాయిజిల్లా ఎస్పీసతీష్ కుమార్ ఆర్డిటి మైదానానికి చేరుకుని మ్యాచ్‌ను వీక్షించారు. ఏడిసిఏ అధ్యక్షు లు శ్రీనాథ్, కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులతోపాటు కమిటీ సభ్యు లు, సీనియర్ క్రీడాకారులు టోర్నీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సెంచురీ సాధించిన వైవి.రాథోడ్



నాలుగు వికెట్లు తీసిన ఏఎస్ఎన్.రాజు

**ప్రహసనంగా మారిన ప్రజాభిప్రాయ సేకరణ**
**సి ఎస్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్**
**ప్రాచీనమైనది..బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయం..!**
**అరటిపండ్ల రవాణాను వీలైనంత త్వరగా ప్రారంభించాలి**
4 >>

## మహిళ ఆర్థిక స్వలాభం దిశగా పయనించాలి

- ఈ-నారి అవగాహన సదస్సులో ఏపిఎం సురేఖ



అధికారులు మాట్లాడుతున్న దృశ్యం

బెలుగుప్ప, జనవరి 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలో రవితేజ వెలుగు కార్యాలయంలో గురువారం శ్రీనిధి అధికారులు సాగర్, శ్రీనిధి మేనేజర్ రంగనాథ, ఏపిఎం సురేఖ అధ్యక్షతన ఈనారి శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఈనారి లాగ వ్యవస్థవిధులు, బాధ్యతలు సంఘాలలో బలో పేతం చేయటంలో ఈనారుల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సిబ్బంది పాత్ర వహించాల్సి తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వెలుగు ప్రాజెక్టు కార్యక్రమాలపైన ఈనారి చేయవలసిన పనులను, చేయకూడని పనులు, వర్క్‌డన్ రిపోర్టును సమర్పించే విధానం గురించి షెడ్యూల్ ప్రకారం భాగస్వామ్య పద్ధతలో కార్యక్రమాన్ని నిర్వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రవితేజ మండల సమాఖ్య అద్యక్షురాలు భాగ్యమ్మ, సిసిలు యానిమేటర్లు, వివో లీడర్లు, సంఘ సభ్యులు, వెలుగు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నసంతర్పణకు విరాళం వితరణ

డి.హిరెహాళ్ జనవరి 22 ప్రభాతవార్త




శివ మాలాధారణ స్వాములకు విరాళం ఇస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప శివ మాలాధారణ స్వాములకు విరాళం వితరణ చేశారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో కలిసి అన్నసంతర్పణకు విరాళం అందజేయాలని శివ మాలాధారణ స్వాములు కోరడంతో అందుకు స్పందించిన వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండ ఆ సేవా సమితి సభ్యులతో కలిసి రూ. 5100లు విరాళం ఇచ్చారు. పట్టణంలోని టీచర్స్ కాలనీ పార్కు సమీపంలో వెలిసిన ఓంకారేశ్వర దేవస్థానంలో శివ మాలాధారణ దీక్ష కొనసాగిస్తున్న శివ స్వాములు శివలింగం ఊరేగింపు, ఫిబ్రవరి 2న ఏర్పాటు చేయనున్న శివ దీక్ష మండల పూజ కార్యక్రమం సందర్భంగా నిర్వహిస్తున్న అన్నసంతర్పణ సహాయార్థం ఆర్థిక సహాయం చేయాలని స్వాములు ఆయనకు తెలిపారు. ఈనేపథ్యంలో ఆయన విరాళామందించి స్వాములతో మాట్లాడుతూ మాలాధారణ భక్తులు దైవాంత సంభూతులని మాలాధారణలో ఆ శివుడి కార్యక్రమాలతో మీకు మనశ్శాంతి, ప్రశాంతత లభిస్తాయన్నారు. నిష్టితో స్వామి మాలాధారణ ముగించి ఆ ఈశ్వరుని కృపకు పాత్రులు కావాలని, ఆ పరమశివుడి సన్నిధిలో నిర్మలమైన మనసుతో శివపూజలు చేయాలని ఆయన తెలిపారు. స్వామివారికి సేవలుచేసుకొని ఆయన దీవెనలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వాల్మీకి సంక్షేమసేవాసమితి అధ్యక్షులు బండి శివ స్వాములకు సూచించారు. ఈ సందర్భంగా శివ స్వాములు మాట్లాడుతూ అడిగిన తక్షణం విరాళం ఇచ్చి మాలాధారణ శివస్వాములకు సహకరించినందుకు ధన్యవాదములు తెలిపారు. ఆశివయ్యకృప, ఆశీర్వాదం మీకు మీకుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆ ఈశ్వరుడిని ప్రార్థిస్తామని మాలాధారణ శివ స్వాములు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, గుండు మేస్త్రి మారెన్న, పాలయ్య, మిత్రుడు లక్ష్మీనారాయణ హమాలీ యూనియన్ ఉపాధ్యక్షుడు గొల్ల నాగరాజు, మాలాధారణ శివ స్వాములు రవి, బాబు, ప్రహ్లాద, హరి, చిత్తయ్య, రామాంజీని ఇతర శివస్వాములు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన డి.నాగేంద్ర

బెలుగుప్ప, జనవరి 22 ప్రభాతవార్త



శాలువాతో సత్కరిస్తున్న మండల పరిషత్ అధికారులు

బెలుగుప్ప మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన డి.నాగేంద్రను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ.. ధర్మవరంలో టైపిస్టుగా పని చేసి ప్రమోషన్ రావడంవల్ల మండలపరిషత్ కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్‌గా ఏర్పాటు చేశారని, వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపిడిఓ ఏకాంబరేశ్వరయ్య, పరిపాలన అధికారి కృష్ణనాయక్, పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులను సద్వినియోగం చేసుకోండి..

### ఏడిఏ.నాగలింగేశ్వర్ రెడ్డి

శెట్టూరు, జనవరి 22 ప్రభాతవార్త



పశువులకు వైద్య చికిత్సలు చేస్తున్న దృశ్యం

మండలంలోని వివిధ గ్రామాలలో జరుగుతున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుఆరోగ్య శాఖ ఏడిఏ. నాగలింగేశ్వర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈనెల జనవరి22వ తేదీ చెర్లోపల్లి, 23న ఖైరేవు,,24న మాకొడికి,26న లక్ష్మంపల్లి,,27న అన్నుపల్లి,28న కనుకూరు,29న ములకలేడు,30న పెరుగుపాళ్యం,31న చిన్నంపల్లి, తిప్పనపల్లి గ్రామాలలో జరిగే శిబిరాలను పాడి పశువులు, మేకలు, గొర్రెలు కలిగిన రైతులుసద్వినియోగం చేసుకుని ముగజీవులు వ్యాదిన బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే చెర్లోపల్లి గ్రామంలో గురువారం73పశువులకు సాధారణ చికిత్సలు12పశువులకు గర్భకోశ వ్యాధులకు చెందిన చికిత్సలు 153ఆవులకు, గేదెలకు, 38దూడలకు, 3431గొర్రెలకు, మేకలకు,నట్టల నివారణ మందులను ఇవ్వటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శాంత కుమార్ ఎంపిక



శాంత కుమార్

బ్రహ్మసముద్రం జనవరి 22 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం సుగేపల్లి గ్రామానికి చెందిన శాంత కుమార్‌ను భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికైన మందల శాంతకుమార్ అను నాకు అప్పగించినందుకు ప్రియతమా ప్రధాని నరేంద్ర మోడీ జాతీయ అధ్యక్షులకు శ్రీ నితిన్ నబిన్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సామాన్య ప్రజల సేవలో మరియు పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా పత్రికా ముఖంగా తెలియజేశారు.

## టీడీపీ కార్యకర్త మృతికి ఎమ్మెల్యే సంతాపం

### టిడిపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించిన ఎమ్మెల్యే సురేంద్ర బాబు

కంబదూరు , జనవరి 22, ప్రభాత వార్త



పార్వతమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని తదితరులు

కంబదూరు మండలం గుద్దెళ్ళ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ మహిళ కార్యకర్త పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే, ఎమ్మెల్యే సురేంద్ర బాబు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం గ్రామానికి వెళ్లి పార్వతమ్మ చిత్రపటంపై పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం టిడిపి నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వేముల గంగన్న గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి పొందుతున్న టిడిపి నాయకుడు వెంకటేష్ ను పలకరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి,సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, లింగారెడ్డి జ్ఞానభారతి విద్యా సంస్థల అధినేత రమేష్ బాబు, మాజీ కన్వీనర్ దండా వెంకటేశులు, ఆవుల తిప్పేస్వామి, మాజీ సర్పంచులు గాజుల శ్రీరాములు, ములకనూరు వెంకటేష్, క్లస్టర్ తిమ్మరాయుడు, చందు, నాగభూషణ, పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీడీపీ కార్యకర్తను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

## వేసవిలో నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోండి ఎంపీపీ వెంకటరత్నమ్మ

లేపాక్షి , జనవరి 22 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరత్నమ్మ



సమావేశంలో పాల్గొన్న అధికారులు

లేపాక్షి వెలుగు కార్యాలయంలో ఎంపీపీ వెంకట రత్నమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురు వారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు తమ నివేదికలను చదివి సభ్యులకు వినిపిం చారు. ఈ సందర్భం గా మండల ఉపా ధ్యక్షుడు అంజనరెడ్డి మాట్లాడుతూ కోఆప్షన్ సభ్యులు చనిపోతే ఒక తీర్మానం కూడా చేయలేకపోయారన్నారు. చివరకు మండల సర్వసభ్య సమావేశానికి సంబంధించిన సర్క్యులర్ వారి ఇంటికి అందజేయడం శోచనియమన్నారు. అనంతరం పలువురు ఎంపీటీసీ లు గ్రామ సమస్యలను మండల సర్వసభ్య సమావేశం అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని సభ్యులకు హామీ ఇచ్చారు. సమస్యలను ఏకరువా పెడుతున్నామే కానీ సమస్యల పరిష్కారం మాత్రం జరగడంలేదని వారు విమర్శించారు.అనంతరం ఎంపీపీ మాట్లాడు తూ వచ్చే వేసవిలో తాగునీటికి సమస్య లేకుండా సర్పంచులు, కార్యదర్శు లు సమన్వయంతో నీటి సమస్య రాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ సౌజన్య లక్ష్మి, జడ్పిటిసి బానాల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ లీలావతి, మండలానికి చెందిన పలు అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఉండాలి

### జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మంజునాథ్

కనేకల్లు జనవరి 22 ప్రభాతవార్త



పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

బాల్యవివాహాలను ప్రతి ఒక్కరూ అరికట్టి బాల్య వివాహ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను మొదటి స్థానంలో నిలపాలని శిశు సంక్షేమ శాఖ డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మంజునాథ్ చంద్రకళ అన్నారు. శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం గురువారం స్థానిక కస్తూరిబాయ్ పాఠశాల నందు ప్రారంభించారు. బాల్య వివాహాలు నరికట్టాలని వివాహ వైద్య వచ్చిన తర్వాతే వివాహం చేయాలని వన్ స్టెప్ సర్కిల్ సెంటర్ గురించి అందులో ఉన్న సర్వీసుల గురించి వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఆరో తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులకు గేమ్స్ పెయింటింగ్ మ్యూజికల్ చైర్స్ షిప్పింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు డిక్షనరీలు సర్టిఫికెట్లు అందిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి లక్ష్మన్న హాజరయ్యారు ఈ కార్యక్రమంలో హాయ్ సిడిఎస్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ కస్తూర్బాయ్ పాఠశాల ఎస్ ఓ మంజుల రమాదేవి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మండల తెలుగు యువత అధ్యక్షునిగా నరసింహ మూర్తి



తెలుగు యువత అధ్యక్షునిగా ఎంపికైన నరసింహమూర్తి

లేపాక్షి, జనవరి 22 ప్రభాతవార్త:

లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీల అధ్యక్షులు నియామకం గురువారం ఎమ్మెల్యే కార్యాలయం ప్రకటించింది. లేపాక్షి మండల తెలుగు యువత అధ్యక్షునిగా నరసింహమూర్తి (ఎన్.బి.కె) ఎంపిక చేశారు. అదేవిధంగా తెలుగు మహిళా అధ్యక్షురాలుగా నాగేపల్లి కి చెందిన నాగమణిని ఎంపిక చేయడం జరిగింది. బీసీ సెల్ అధ్యక్షునిగా కంచి సముద్రం గ్రామానికి చెందినమంజునాథ్ ను ఎంపికచేశారు. ఎస్సీ సెల్ అధ్యక్షునిగా లేపాక్షి కి చెందిన నరసింహమూర్తిని, ఎస్టీ సెల్ అధ్యక్షునిగా గౌరీ గాని పల్లికి చెందిన హనుమంతప్పను , మైనార్టీ సెల్ అధ్యక్షునిగా లేపాక్షి కి చెందిన నిజాముద్దీన్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన వారిని పార్టీ గుర్తిస్తుందన్నారు. అందులో భాగంగానే తమను అధ్యక్షులుగా ఎంపిక చేయడం జరిగిందని తెలుగు యువత అధ్యక్షులు నరసింహమూర్తి తెలిపారు.

## ఎన్నికల ప్రచారంలో అడ్డుకున్నా.. అండగా నిలిచిన ఎమ్మెల్యే సురేంద్ర బాబు

కంబదూరు, జనవరి 22, ప్రభాతవార్త



వైసిపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే సురేంద్ర బాబు

కంబదూరు మండలం గుద్దెళ్ళ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు వడ్డే రాము కుటుంబానికి కూటమి ఎమ్మెల్యే సురేంద్ర బాబు అండగా నిలిచారు. ఇటీవల వడ్డే రాము భార్య మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి, రూ.50 వేల ఆర్థిక సహాయంఅందించారు. పిల్లలచదువులకు భరోసాఇచ్చారు. ఎన్నికల ప్రచారం సమయంలో ట్రాక్టర్ అడ్డంపెట్టి గ్రామంలోకి రాకుండా సురేంద్రబాబును అడ్డుకున్నప్పటికీ ఆ కుటుంబాన్ని ఆదుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వెన్నెముక సమస్యతో బాధపడుతున్న వైసిపీ నాయకుడు తిమ్మరాజు కు ఎమ్మెల్యే సురేంద్రబాబు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## ఘనంగా మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు

గుమ్మఘట్ట జనవరి 22 ప్రభాతవార్త



విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లను అందజేస్తున్న కాలువ సన్నన్న

తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కలుగోడు కాలువ సన్నన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కాలువ సన్నన్న స్వగ్రామమైన కలుగోడు గ్రామానికిచేరుకొని అభిమానులందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ వేడుకలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలోని మండల పరిధిలోని సుమారుగా 600 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ చేశారు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలుగోడు గ్రామంలోని ఏర్పాటు చేయబడిన వేడుకలలో పాల్గొని కాలువ సన్నన్ను శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు కేక్ కట్ చేసి పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మాజీ కన్వీనర్ గిరి మల్లప్ప బేలోడుసంజీవ పూలకుంట చెన్నప్ప కేపికుంట రాము తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమత్ రామాయణ పరీక్షలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలి

- విహెచ్పి అధ్యక్షులు రవి

కనేకల్లు జనవరి 22 ప్రభాతవార్త



రామాయణంపై పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు విద్యార్థి దశ నుండే మన సంస్కృతి సంప్రదాయాల మీద సనాతన ధర్మం మీద అవగాహన కలిగి ఉండాలని కనేకల్లు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు రవి అన్నారు. విశ్వహిందూ పరిషత్ కనేకల్ శాఖ ఆధ్వర్యంలో విద్యా వికాస సేవా సమితి వారి సహాయ సహకారాలతో అయోధ్య రామ మందిర స్థాపన దినమును ఆచరించుకుని గురువారం కనేకల్ మండల కేంద్రంలో గల ప్రైవేటు పాఠశాలల యందు శ్రీమత్ రామాయణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయోధ్య విద్యాలయ స్కూల్, లిటిల్ ఏంజిల్స్ స్కూల్, విద్య నికేతన్ హై స్కూల్, నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, అతావుల్లా ఇంగ్లీష్ మీడియం స్కూల్, విద్యా సంస్థలలో విద్యను అభ్యాసించు విద్యార్థులు ఈ రామాయణ పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సనాతన ధర్మం పట్ల మన సంప్రదాయాల ను పిల్లలకు అలవాటు చేయాలి అన్నారు. ప్రతిరోజు మన సంప్రదాయాలకు అనుగుణంగా విద్యార్థుల తల్లిదండ్రులైతేనేమి గురువులైతేనేమి పిల్లలకు అలవాటు చేయాలన్నారు. చిన్న వయసు నుండే విద్యార్థులకు మన సంప్రదాయాలు మన ధర్మం అలవాటైతే భవిష్యత్తులో మన సనాతన ధర్మానికి అనుగుణంగా నడుచుకుంటారు అన్నారు. మన సాంప్రదాయాలు రామాయణం భారతం భగవద్గీత ఇలాంటి వాటిపై విద్యార్థులకు పరీక్షల నిర్వహించడం వలన విద్యార్థుల మేధో శక్తి పెంచి ఎన్నో తెలియని విషయాలను మనము వారికి తెలియజేయడం అవుతుందన్నారు

## గురుస్వామి వెంకటేషులు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 22, ప్రభాతవార్త



వెంకటేషులు కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పిస్తున్న ఎమ్మెల్యే సురేంద్ర బాబు

కళ్యాణదుర్గం ప్రాంతంలో నిత్యం అయ్యప్ప స్వామి నామస్మరణ చేస్తూ ఎన్నో వేల మందిని భక్తి మార్గంలో నడిపించిన గురుస్వామి వెంకటేషులు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి భరోసా కల్పించేందుకు గురువారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గురుస్వామి వెంకటేషులు కుటుంబాన్ని పరామర్శించి ,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారికి మనోధైర్యాన్ని నింపారు. ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తన దృష్టికి తీసుకురావాలని వారికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## కన్నుల పండుగగా దివ్యాంగుల కళ సాంస్కృతి కార్యక్రమం





విద్యార్థిని వర్షితకు అవార్డును అందజేస్తున్న అధికారులు





వేదికపై డ్యాన్స్ చేస్తున్న విద్యార్థిని వర్షిత

కంబదూరు, జనవరి 22, ప్రభాత వార్త

అనంతపురం జిల్లా కేంద్రంలోని జే ఎన్ టీ యు యూనివర్సిటి నందు గురువారం దివ్యాంగుల కళ, సాంస్కృతి కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. సమ్మేళిత విద్య, ప్రత్యేక అవసర పిల్లల్లో నైపుణ్యాల అభివృద్ధిని ప్రోత్సహించి, పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యా శాఖ అధికారులు తెలిపారు. డ్యాన్స్ పోటీల్లో కంబదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రత్యేక అవసరాలు గల ఐదు మంది విద్యార్థినీలు పాల్గొనగా సోలో డ్యాన్స్ నందు జిల్లా స్థాయిలో వర్షిత అనే విద్యార్థిని మొదటి స్థానంలో నిలిచింది. సోలో డ్యాన్స్ లో ప్రతిభ కనబరిచిన వర్షితకు అధికారులు అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి , ఘనంగా సన్మానించారు. సోలో డాన్స్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన వర్షితను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్నాథ్ , సిబ్బంది అభినందించారు.

## మంత్రి చొరవతో 15 సంవత్సరాలుగా ఉన్న సమస్యకు పరిష్కారం

- అంబేద్కర్‌నగర్‌లో 20 కొత్త విద్యుత్ స్తంబాల ఏర్పాటు

ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త



నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటును పర్యవేక్షిస్తున్న స్థానిక టీడీపీ నాయకులు

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు ప్రత్యేక చొరతో ఉరవకొండ పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో గత 15 సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్యకు పరిష్కారం లభించింది. కాలనీలో విద్యుత్ తీగలు కిందకు వ్రేలాడుతూ ప్రమాదకరంగా ఉండటంతో కాలనీలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న వారు సమస్యను పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈక్రమంలోనే పయ్యావుల సోదరుల ఆదేశాల మేరకు విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ తీగలు కిందకు వ్రేలాడకుండా గత రెండు రోజులుగా ఇప్పుడున్న విద్యుత్ స్తంభాలకు మధ్యలో కొత్తగా 20 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. దీంతో కాలనీ ప్రజలు పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు ఎం.రామాంజినేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం.వరప్రసాద్, ఎస్.మల్లికార్జున, చిన్నమాదుల రామకృష్ణ, యం.ఓబులేసు, యం.రవివర్మ, తొండ్ల రమేష్, యం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అడిగిన అరగంటలో బోరు వేయించిన ఎమ్మెల్యే అమిలినేని

కంబదూరు, జనవరి 22, ప్రభాత వార్త



మసీదు వద్ద బోరు వేయిస్తున్న దృశ్యం

కంబదూరు మండలం గుద్దెళ్ళ గ్రామంలో ముస్లిం సోదరుల విన్నపానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తక్షణమే స్పందించారు. మసీదు వద్ద తాగునీటి కొరత ఉందని వారు కోరిన అరగంటలోనే బోరు బండిని పంపించి గురువారం పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే వేగంగా స్పందించిన తీరుపై ముస్లిం సోదరులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే సురేంద్ర బాబు చూపిన చొరవను అందరూ కొనియాడారు.

## ఘనంగా ఉచిత వైద్య శిబిరం

### వైద్య పరీక్షలు చేయించుకున్న 97 మంది విశ్రాంత ఉద్యోగులు

కళ్యాణదుర్గం టౌన్ ,జనవరి 22, ప్రభాత వార్త



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న విశ్రాంత ఉద్యోగులు

కళ్యాణదుర్గం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో గురువారం అనంతపురం కిమ్స్ సమీరా హాస్పిటల్ మరియు విశ్రాంత ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గుండె మరియు కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు జరిగిన ఈ శిబిరంలో పెన్షనర్లు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.సుమారు రెండు వేల రూపాయల విలువైన వివిధ రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందించారు. షుగర్ ,బీపీ పరీక్షలు, ఈసీజీ ,టుడి ఎకో వంటి గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారు. మొత్తం 97 మంది విశ్రాంత ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని వైద్య సలహాలు పొందారు. కిమ్స్ సమీరా హాస్పిటల్ వైద్యులు శ్రీ ఆది శేష ,నూర్ మహమ్మద్, రాము మరియు ఇతర వైద్య సిబ్బంది రోగులను క్షుణ్ణంగా పరీక్షించి తగు జాగ్రత్తలు సూచించారు.శిబిరం విజయవంతం కావడానికి సహకరించారు.వయసు పైబడిన తరుణంలో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల పెన్షనర్లు హర్షం వ్యక్తం చేశారు. కిమ్స్ సమీరా హాస్పిటల్ వారి సామాజిక బాధ్యతను కొనియాడారు.ఈ సేవా కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున, తిప్పేస్వామి, పూర్వాధ్యక్షులు శివప్రసాద్, కృష్ణయ్య చౌదరితో పాటు అంజనప్ప, ఇస్మాయిల్, భగవాన్దాస్, వన్నూరు స్వామి, పాండురంగ, గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చేసుకోకూడదు

గుమ్మఘట్ట జనవరి 22 ప్రభాతవార్త



సర్టిఫికేట్లును అందుకున్న విద్యార్థులు

మండల పరిధిలోని కెజిబివి స్కూల్ నందు గురువారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కెజిబివి స్కూల్ నందు వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో బాల్యవివాహరహిత ఆంధ్ర ప్రదేశ్‌ను స్థాపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి , బాల్యవివాహాలను అరికట్టాలి, సైబర్ నేరాల వలన మోసపోకూడదు వివాహ వయస్సు వచ్చిన తర్వాతనే వివాహం చేసుకోవాలి, వన్ స్టెప్ సర్కిల్ సెంటర్ గురించి, అందులో ఉన్న సర్వీసుల గురించి, వాటి ఉపయోగాల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న పిల్లలందరికి ఆటల పోటీలను నిర్వహించారు పెయింటింగ్ మ్యూజికల్ చైర్స్ ఎలక్యూషన్ వంటి వివిధ పోటీలను నిర్వహించారు గెలిచిన వారికి డిక్షనరీ మరియు సర్టిఫికేట్లు ను ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో ఎం. వెంకటేశ్వరి డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, బి. సురేష్ సిహెచ్ కౌన్సిలర్, డి. వసంత లక్ష్మి సోషల్ వర్కర్, ఎన్ నిర్మల, కేస్ వర్కర్,రాజ్యలక్ష్మి పారామెడికల్ సఖి సెంటర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రిన్సిపల్ కే షబానా బేగం, స్టాఫ్ కేకే రత్నమ్మ, కళ్యాణి రాధమ్మ కిరణ్మయి విజయశాంతి తిమ్మక్క పద్మావతి లక్ష్మి , పేరెంట్ కమిటీ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

## తేనీటి విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 22, ప్రభాత వార్త

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణకు స్వచ్ఛందంగా సహకరించి తమ భవనాన్ని తొలగించుకుని అభివృద్ధిలో భాగమైనందుకు జయం శివ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి సత్కరించిఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వారికి జ్ఞాపికను అందజేశారు. ఆహ్వానం మేరకు తేనీటి విందు స్వీకరించారు. అనంతరం జయం శివ ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించి, భగవత్ గీతను అందజేశారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

03ATP22_03ATP22.qxd 22-01-2026 PM 11:13 Page 1



## కందులకు మద్దతు ధర ప్రకటించండి
### - జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్



కందులను చూపుతున్న జిల్లా రైతు సంఘం నేతలు

శింగనమల, జనవరి 22 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కందులకు క్వింటాలుకు 8వేలు మద్దతు ధర ప్రకటించాలని అదనంగా బోజన్ 25 శాతం క్వింటాలు 10వేలతో కొనుగోలు చేయాలని, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్న ప్ప యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మార్క్‌ఫెడ్ ద్వారా కందుల కొనుగోలు చేసే గోడౌన్‌ను ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కందిపంట ఆశించిన మేరకు దిగుబడి రాక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. కేవలం ఎకరాకు ఒకటి రెండు క్వింటాళ్ల పంట చేతికి వచ్చిందని కావున ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈక్రాప్‌తో ముడి పెట్టకుండా కౌలు రైతులు పండించిన ప్రతి గింజను రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. కేంద్రం వద్ద మంచినీరు, భోజన సౌకర్యం కల్పించాలన్నారు. శింగనమల ఆయకట్టు కింద దాదాపు 2వేల ఎకరాలకుపైగా వరి సాగు చేయడం జరిగిందని, ఇప్పటికే వరి కొనుగోలు కేంద్రానికి ఏర్పాట్లు ప్రభుత్వం రూపొందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు మధు యాదవ్, మండల అధ్యక్షులు భయన్న, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, రైతులు ఆదినారా యణ, కోనప్ప, రమణయ్య, హనుమప్ప, సంజీవరాయుడు, నడిపి గంగిరె డ్డి తదితరులు పాల్గొన్నారు.

## 50 మంది విద్యార్థినులకు భూసార పరీక్షలపై శిక్షణ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త



పరీక్షలు నిర్వహిస్తున్న విద్యార్థినీలు

ప్రభుత్వ కళాశాల (అటానమస్) అనంతపురంలో పీఎం ఉషా (ప్రధాన మంత్రి ఉచ్చితర్ శిక్ష అభియాన్) పథకం కింద 50 మంది విద్యార్థ్ధినుల కు భూసార పరీక్షల పై శిక్షణ కార్యక్రమాన్ని రెండు రోజుల పా టు నిర్వహించారు. కళాశాల, ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ మ ధ్య జరిగిన అవగాహన ఒప్పం దంలో భాగం గా కళాశాల కమిషనరేట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా కళాశాల బొటానికల్ గార్డెన్‌లో గల మట్టి నమూనాలను సేకరించి ఆ నమూనాలను విశ్లేషించే విధానం వివరించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఏరీస్ ఆగ్రో కంపెనీ నుండి కంపెనీ జోనల్ మేనేజర్ శ్రీనివాసులు నాయుడు, రామచంద్ర, నీరజ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు, కోఆర్డినేటర్ టీ.జితేంద్ర, ఇతర అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని 50 మంది విద్యార్థులకు పూర్తి ఉచితంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పారిశ్రామిక అధికారి కార్యాలయం ముందు జేపిసి ధర్నా

అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త




ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం జిల్లా పారిశ్రమల అధికార కార్యాలయంలో జేపీసీ ధర్నా కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కుంటిమద్ది మంద ఓబులేసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దళిత గిరిజనులకు ఇతర కులాలకు చిన్న చిన్న పరిశ్రమలు చేస్తూ పేపర్లకు టీవీలకు పెద్దపెద్ద విచ్చేస్తున్నట్లు చూపిస్తున్న కూటమి ప్రభుత్వం ఏ దళితులకు న్యాయం జరిగిందో చెప్పాలని, సబ్సిడి ఎంతమంది కన్నుల్లో చెప్పాలని అదేవిధంగా రాష్ట్రంలో పారిశ్రామిక మంత్రి టీజీ భరత్ సబ్సిడీ మొత్తం కోట్ల రూపాయలు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం గుర్తించాలని లేని పక్షాన జెపిసి ఆధ్వర్యంలో చిన్నచిన్న పరిశ్రమలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీలను సబ్సిడీ అందని లబ్ధిదారులను కలుపుకొని జేపీసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయం ముట్టడిస్తామని మంద ఓబులేసు ప్రభుత్వం పై డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేపీసీ సాకే హరి నాగరాజు విశ్వనాథ్ రామకృష్ణ చింతల్ రాయుడు ఆంజనేయులు సూర్యనారాయణ ఈశ్వరయ్య కుల్లాయప్ప నారాయణస్వామి అంజి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తవ్వుతున్న ఇటాచి స్వాధీనం



ఇటాచిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

శింగనమల, జనవరి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామం పెన్నానది పరివాహక ప్రాంతంలో ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని వచ్చిన సమాచా రం మేరకు బుధవారం రాత్రి మైన్స్, శింగనమల పోలీసు అధికారులు ఆకస్మిక దాడులు జరిపి అక్రమంగా ఇసుకను తవ్వుతున్న ఇటాచిని స్వా ధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడు తూ.. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుం టామన్నారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించ బడ్డాయి



బళ్లారి జనవరి 22 ప్రభాతవార్త: పోటీలలో ఓటమి మరియు విజయం సహజం. అయితే, పాల్గొ నడం ముఖ్యం, మరియు పోటీదారులు రెండింటినీ సమానంగా అంగీకరిం చాలి. కెకె డివిజన్ యువతను మరింత ప్రోత్సహించినందుకు జికె ఫౌండేషన్ విజయ్‌ను నేను అభినందిస్తున్నానని నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం నగరంలోని శ్రీ మహర్షి వాల్మీకి భవన్‌లో జికె ఫౌండేషన్ మరియు బళ్లారి ఫిట్‌నెస్ అసోసియేషన్ నిర్వహించిన కెకె డివిజన్ స్థాయి పురుషులు మరియు మహిళల బాడీబిల్డింగ్ పోటీ, పవర్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన తర్వాత ఆయన మాట్లాడారు. క్రికెట్, ఫుట్‌బాల్, టెన్నిస్ మరియు ఫుట్‌బాల్‌తో సహా వివిధ క్రీడలను నిర్వహిం చడం సాధారణం. అయితే, యువతను ప్రోత్సహించడానికి, డివిజన్ స్థాయి బాడీబిల్డింగ్ పోటీలను చక్కగా నిర్వహించడం ఆనందంగా ఉందని జికె ఫౌండేషన్ అధ్యక్షుడు విజయ్ జికె అన్నారు. జికె స్వామి (విజయ్) సింగపూర్‌లో పనిచేశారు మరియు నేను జన్మించిన దేశానికి ఏదైనా చేయాలనే ఆసక్తితో ఉన్నారు. ఆయన ఆందోళనకు నా పూర్తి సహకారం మరియు మద్దతు ఉంటుంది. నేటి యువత దేశ భవిష్యత్తు స్ఫూర్తి. జి.కె. స్వామి ఒక యువకుడు మరియు ఉన్నత విద్యా రంగంలోని యువతకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చారు. జి.కె. ఫౌండేషన్ తరపున, జి.కె. స్వామి పేదలు, మహిళలు మరియు వృద్ధులకు సేవ చేయడం ద్వారా, అలాగే విద్య మరియు ఆరోగ్య రంగాలకు అనేక సహకారాలు అందించడం ద్వారా ఒక ఆదర్శంగా నిలిచారు. నేను ఆయనతో ఉన్నాను. జి.కె. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.కె. స్వామి మాట్లాడుతూ, "యువతను ప్రోత్సహించడానికి ఒక వేదికను అందించడమే నా ఉద్దేశ్యం. మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మేము విద్య, ఆరోగ్యం మరియు సామాజిక రంగాలలో చాలా సేవ చేస్తున్నాము. మేము కె.కె. డివిజన్ స్థాయి బాడీబిల్డింగ్ పోటీని నిర్వహించాము మరియు రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయి పోటీని నిర్వహించాలని నేను కలలు కంటున్నాను." అందరి సహకారం చాలా అవసరమని ఆయన అన్నారు. ఉదయం తెల్లవారుజామున, కొప్పల్, విజయనగర్, కలబుర్గి, రాయచూర్, బీదర్ మరియు బళ్లారితో సహా వివిధ ప్రాంతాల నుండి పోటీదారులు తమ బరువు మరియు ఎత్తును నమోదు చేసుకుని పోటీలలో పాల్గొనడానికి సిద్ధమైన తర్వాత తమ పేర్లను నమోదు చేసుకున్నారు. కార్పొరేషన్ మాజీ మేయర్ రాజేశ్వరి సుబ్బరాయుడు, నాయకులు లోకేష్, కరాటే కట్టేస్వామి, సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిస్టర్ ఆసియా బంగారు పతక విజేత బి. మారుతేశ్, గడగన అనిల్ బెలవనికే, సూరజ్, శశికుమార్ న్యాయనిర్ణేతలుగా హాజరయ్యారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు : ఆర్డీవో కేశవనాయుడు

బుక్కరాయసముద్రం జనవరి 22 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నెలకొన్న శ్రీ కొండమీదరాయుని బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని అనంతపురం ఆర్డీవో కేశవనాయుడు అన్నారు. గురువారం బుక్కరా యసముద్రంలోని దేవరకొండ సమీపంలో మండల అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ బ్రహ్మోత్సవాలు ఈ నెల 25 నుండి ప్రారంభం అవుతాయి ఫిబ్రవరి 3న ముగుస్తాయి అంత వరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందులో ప్రధానంగా పారిశుద్ద్యం, త్రాగు నీరు, మ రుగుదొడ్లు, వాహనాల పార్కింగ్, వి ద్యుత్, వైద్యం తదితిర మౌళిక సదుపాయాల పై ఎలాంటి కొరత ఉండకూడదన్నారు. రథోత్సవం రోజు కొండ పైకి నిర్దేశిత వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. భక్తుల వాహనాలు కొండపైకి అనుమతిలే దన్నారు. రథోత్సవం రోజు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ పోలీసులు ప్రత్యేక బలగాలతో గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల తహాశీల్దార్ శ్రీధర్‌మార్తి, ఎంపిడివో సాల్మన్‌రాజ్, దేవాదాయశాఖ ఈఓ రమేష్‌బాబు, వైద్యాదికారి స్వాతిలక్ష్మి, సిహెచ్ఓ మోహన్‌రావు, పంచాయితీ కార్యదర్శి టి.పెద్దశ్రీనివాసులు, విఆర్ఓ ఓబిలేసు, ఆలయ ధర్మకర్త నారాయణ స్వామి, అర్చకులు శ్రీధర్, తోపాటు వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు తదితిరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లడుతున్న ఆర్డీవో కేశవనాయుడు

## పంట నమోదును వేగవంతం చెయ్యండి - ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్

బుక్కరాయసముద్రం జనవరి 22 ప్రభాతవార్త

రబి సీజన్‌లో రైతులు వేసిన పంట నమోదును వేగవంతం చెయ్యాలని వ్యవసాయశాఖ అనంతపురం డివిజన్ ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్ అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వెంకటాపురం, బొమ్మలాటపల్లి, చెన్నంపల్లి గ్రామాల్లో రబి సీజన్‌లో రైతు సేవ కేంద్రం సిబ్బంది చేస్తున్న పంట నమోదును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లడుతూ ప్రతి రోజు ఒక్కొక్క రైతు సేవ కేంద్రం నుండి 100 సర్వే నెంబర్‌లను నమోదు చేయాల న్నారు. మండలం నుండి 1000 సర్వే నెంబర్ లకు తక్కువ కాకుండ నమోదు చెయ్యాలని, పంట నమోదు ప్రక్రియను ఫిబ్రవరి 20 వ తేదిలోగ పూర్తిచేయాలని సంబదిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటివరకు 16% మాత్రమే పంటను నమోదుచేశారని 1076 ల్యాండ్ పార్సెల్స్ మాత్రమే చేశారనిత్వరితగతిన పూర్తి చెయ్యాలని ఆదేశించారు. అదేవిధంగా 2356 మంది రైతుల యెక్క ఫార్మర్స్ రిజిస్ట్రేషన్స్ పెండింగ్ ఉన్నాయని రైతులకు ఫోన్ ద్వారా తెలియజేసి పూర్తిచేయా లన్నారు. రైతుల మొబైల్ లో ఎపిఎఐఎంఎస్ 2.0 యాఫ్‌ను డౌన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. కందులు రూ, 8000 మద్దతు ధరతో ప్రభు త్వం కొనుగోలు చేయు చున్న దని రైతులు వారి గ్రామం లోని రైతు సేవా కేంద్ర సిబ్బంది వద్ద రిజిస్ట్రేషన్ చేసుకో వాలన్నారు. సబ్సిడీతో జింక్ మండల కేంద్రంలో అందుబా టులో ఉందన్నారు. అవసరం ఉన్న రైతులు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వ్యవసాయాధికారి శ్యాంసుందర్‌రెడ్డి, రైతు సేవాకేంద్రం సిబ్బంది మధు, మాధవి, కావ్య, రైతులు తదితిరులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి ఏడిఏ అల్తాఫ్‌అలీఖాన్

## ఇంగ్లీష్ లాంగ్వేజ్ " స్పెల్ బి " జోనల్ స్థాయి కాంపిటీషన్స్

అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త

పాఠశాల విద్యాశాఖ ఆంధ్ర ప్రదేశ్ మార్గదర్శకాలు కనుగుణంగా గురు వారం కడప జోన్ విద్యాశాఖ ఆధ్వర్యంలో కడపలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ " స్పెల్ బి " జోనల్ స్థాయి కాంపిటీషన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీ కార్యక్రమంలో అనంతపురం నుండి జిల్లా స్థాయిలో 20126 నిర్వహి ంచబడిన కార్యక్రమంలో గెలుపొందిన తరగతుల వారీగా 7గురు విద్యార్థులు ఈ జోనల్ స్థాయి కాంపి టీషన్‌కు హాజరు అయ్యారు. ఈ జోనల్ స్థాయి కాంపిటీషన్ లో అనంతపురం జిల్లా నుండి క్రింది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.



6 వ తరగతి ఆర్ నిఖిలేశ్వర్



7 వ తరగతి ఎం వెంకటలక్ష్మి



9వ తరగతి పి నందిత



ఇంటర్ వై వీణ మాధురి

## ఏపి వైఎస్ఆర్‌టి వాల్ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ అధికారిగారి చేతుల మీదుగా ఏపీ వైఎస్ఆర్‌టి వాల్ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ అనంతపురం జిల్లాఅధ్యక్షులు. నాగిరెడ్డి ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి ప్రసాదబాబుని, ఏడీలు మునీర్‌ని, శ్రీనివాసులుని, డివైఈఓ మల్లారెడ్డిని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కలిసి ఏపీ వైఎస్ఆర్టిఏ అనంతపురం జిల్లా వాల్ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు 100 డేస్ ప్రోగ్రాంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్, రాధాకృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, వెంక టరమ ణప్ప, రవీంద్రారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ గోపాల్, జిల్లా ఉపా ధ్యక్షులు వెంకట్ రెడ్డి, రామకృష్ణ, సహాయ కార్యదర్శిలు కృష్ణా నాయక్, సిద్ధ ప్రసాద్, చెన్నారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఏపి వైఎస్ఆర్‌టి వాల్ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

## కర్తవ్య బోద్ దివస్ కార్యక్రమం : ఆపస్

అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆపస్ కార్యాలయంలో కర్తవ్య బోద్ దివస్ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి అధ్యక్షతన నిర్వహించారు. ఆపస్ రాష్ట్ర వార్షిక కార్యక్రమంలో భాగంగా స్వామి వివేకానంద జయంతి నుండి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వరకు మధ్యకాలంలో ప్రతి పాఠశాలలో కూడా ప్రతి ఉపాధ్యాయుడు కర్తవ్య బోద్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి దేశ నాయకుల యొక్క చరిత్ర, దేశం కోసం వారు చేసిన కృషిని విద్యార్థులకు వివరించి కనుమరుగవుతున్న నైతిక విలువలు పెద్దలపట్ల గౌరవం ఉపాధ్యాయుల గౌరవం దేశభక్తి పెంపొందించే విధంగా ప్రయత్నంలో భాగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య వక్త ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ జగదీష్ మాట్లాడుతూ..స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ ఫోటో చూస్తేనే దేశం కోసం వారు చేసిన సేవలు. దేశం పట్ల వారు చేసిన కార్యక్రమాలు ఇట్లే గుర్తుకు వస్తాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎర్రిస్వామి, నగర పర్యావరణ కార్యవ నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, శివ ప్రసాద్ నాయుడు, వై రామన్న, జిల్లా కార్యదర్శులు పీజీ రమేష్, దాసరి వరదరాజులు, గంగాధర్, మలోబన్న, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జగదీష్

## 26న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ శాంతిసద్భావన రథయా సేవాగడ్
### - ఏఐబిఎస్ఎస్ నాయకులు పిలుపు

అనంతపురం వైద్యం జనవరి 22 ప్రభాతవార్త

ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నెల 26వ తేదిన నగరంలో నిర్వహిస్తున్న మాతా జగదాంబ, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన రథయాత్రను బంజారాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని సేవాగడ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, టిటిడి బోర్డ్ మాజీ సభ్యులు సి.అశ్వర్థ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రి నాయక్ పిలుపునిచ్చారు. గురవారం ఏఐబిఎస్ఎస్ ఆధ్వర్యంలో శాంతి సద్భావన రథయాత్ర గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవాగడ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి అశ్వర్థ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఫిబ్రవరి 13, 14, 15 తేదిల్లో సేవాగడ్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలను పురష్కరించుకుని దేశంలోని బంజారాలకు ఆహ్వానం పలుకుతూ సేవాలాల్ శాంతి సద్భావన రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 ఏళ్ల క్రిందట జిల్లాలో సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన రథయాత్ర ప్రారంభించామని తెలిపారు. వచ్చే ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో శాంతి సద్భావన రథయాత్ర నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. 26న అనంతపురం ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి 3 గంటలకు శాంతి సద్భావన రథయాత్ర చేపడు తున్నట్లు తెలిపారు. రథయాత్రకు చేతన్ గి రీజీ మహారాజ్, సేవాగడ్ ధర్మాధికారి మాన్యశ్రీ శ్రీ మహారాజ్, సేవాగడ్ ట్రస్ట్ అధ్యక్షులు కొర్రా జగన్నాథరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్ర నాయక్ లు హాజరవుతున్నారని తెలిపారు. ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రి నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ప్రతి ఏటా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మహారాష్ట్రలో పొరగడ్ వెలసిన నేపథ్యంలో కోట్లాది రూపాయలు కేటాయించి ఖర్చు చేసి అభివృద్ధికి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తెలంగాణా ప్రభుత్వం కూడా రూ.2 కోట్లు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధికి ప్రోత్సహి స్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్లో మాత్రం రూ.50 లక్షలు మాత్రమే కేటాయిస్తున్నారని, అందులోనూ రూ.20 లక్షలు మాత్రమే గత సంవత్సరం ఇచ్చారని తెలిపారు. ఏ ప్రభుత్వం ఉన్నా నిర్లక్ష్యం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా సేవాగడ్ అభివృద్ధికి నిధులు పెంచాలని జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడానికి సహ కారం అందించాలన్నారు. దేశ వ్యాప్తంగా 16 కోట్ల మంది బంజారాల జాతి ప్రజలు ఉన్నారని, అందరి ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ ను పూజిస్తారని తెలిపారు. సేవాలాల్ జయంతిని జాతీయ పండుగా పరిగణించి అధికారికంగా ఉత్స వాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సేవాగడ్ లో నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు హాజరై బంజారాలను ప్రోత్సహించాలని కోరారు. ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకంగా ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శాంతి సద్భావన రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి 3 గంటలకు రథయాత్ర ప్రారంభమై టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, విద్యుత్ నగర్ మీదుగా ఆదర్శనగర్ మారెమ్మ దేవాలయానికి వెళ్లి అక్కడి నుంచి నాయక్ నగర్లో మారెమ్మతల్లి దేవాలయం వద్ద ముగుస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న బంజారాలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సేవాగడ్ ట్రస్టీ ఠాగూర్ నాయక్ మాట్లాడుతూ ఏఐబిఎస్ఎస్ వ్యవస్థాపకుడు రంజిత్ నాయక్ ప్రారంభించిన శాంతిసద్భావన యాత్ర భవిష్యత్ తరాలు కొనసాగించేందుకు కృషి జరుగుతుండటం ఆదర్శనీయం అన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సేవాగ ఇంటర్మీడియట్ వరకు విద్యాలయాలు ఉన్నాయని, అక్కడే పాలిటెక్నిక్ కళాశాల నిర్మించి బంజారాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సేవాగడ్ ట్రస్ట్ కోశాధికారి బాలా నాయక్, ట్రస్టీ రంగా నాయక్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీరాములు నాయక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బి.గోపాల్ నాయక్, రాష్ట్ర యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ బి.శ్రీనివాస్ నాయక్, జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు ఎస్.ఆంజనేయులు నాయక్, కార్యదర్శి ప్రసాద్ నాయక్, జిల్లా నాయకులు ఎలసి రామ్లా నాయక్, శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో ఫైనాన్స్ మోసాలపై అవగాహన కార్యక్రమం

అనంతపురం కల్చరల్, జనవరి 22 ప్రభాతవార్త



మాట్లాడుతున్న నెట్‌వర్క్ ప్రతినిధి రమేష్

అనంతపురం నగరంలో మైక్రో ఫైనాన్స్ ఆన్‌లైన్ మోసాలపై మైక్రో ఫైనా న్స్ ఇనిస్టిట్యూషన్స్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెట్‌వర్క్ ప్రతినిధి రమేష్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న మోసాలను అరికట్టేం దుకు ప్రధానంగా కేవైసీ ఇతర బ్యాంకు లావాదేవీలకు సంబంధించి మైక్రో ఫైనాన్స్‌లో జరుగుతున్న మోసాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వీటిలో భాగంగా మైక్రో ఫైనాన్స్ లావాదేవీలు కంపెనీల వివరాలు దీనిలో జరిగే ప్రణాళికాబద్ధమైన వివరాలను వివరిం చడమే లక్ష్యంగా నిర్వహిం చామన్నా రు. కార్యక్రమంలో క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ గౌస్ పీర్, శ్రీనివాస బాబు, కరుణాకర్, అనిల్, నరేంద్ర, కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపస్ అనంతపురం నగర అధ్యక్షుడు చిక్కీరప్ప ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, జనవరి 22 ప్రభాతవార్త



చిక్కీరప్ప

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం సంఘ కార్యాలయంలో అనంతపురం నగర ఆపస్ అధ్య క్షులుగా శ్రీ కృష్ణదేవరా నగరపాలక ఉన్నత పాఠశా ల యందు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయు డుగా పని చేస్తున్న వై చిక్కిరప్పని నగర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఎన్నుకోవడం జరిగింది. చిక్కీరప్ప మాట్లాడుతూ.. సంఘం యొక్క ఆశయాలు సిద్ధాంతాలు ఆకర్షి తునై సంఘంలో చేరడమైనది. నగర అధ్యక్షునిగా ఎన్ను కున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి మరియు ఉపా ధ్యా యుల సమస్యల మీద శక్తి మేర పని చేస్తానని తెలుప డం జరిగినది. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర ప్రసాద్, రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పి. శివప్రసాద్ నాయుడు, వై. రామ న్న, హర్షవర్ధన్, జిల్లా కా ర్యదర్శులు, పీజీ రమేష్, వరదరాజులు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించండి
### - ఎంఈఓ నరసింహరాజు

శింగనమల, జనవరి 22 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహరాజు

త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించా లని కేజీబీవీ విద్యార్థినిలకు ఎంఈఓ నరసింహారాజు పేర్కొన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పదవ తరగతి విద్యార్థులకు వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యనే అసలైన ఆయుధం అన్నారు. అనంతరం ఆయన పిఏఎల్ (పర్సనల్ అడాప్ట్ యు లెర్నింగ్) ల్యాబ్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఈఓ 2 శివ ప్రసాద్. కేజీబీవీ ప్రిన్సిపాల్ గీతా రాణి. తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచు నల్లప్పను పరామర్శించిన దండు శ్రీనివాసులు

శింగనమల, జనవరి 22 ప్రభాతవార్త



మాజీ సర్పంచు నల్లప్పను పరామర్శిస్తున్న దండు శ్రీనివాసులు

టిడిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ యాదవ్ తండ్రి పెద్ద మట్ల గొంది మాజీ సర్పంచు నల్లప్ప జిల్లా కేంద్రంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు ఆయనను పరా మర్శించారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బండి పరుశురామ్, బిసి సెల్ నాయకులు బండి పరుశురామ్, బెస్త నారాయణస్వామి, మల్లికార్జున, దండు ప్రకాష్, చిన్న జలాలపురం ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్, చింత మేకలపల్లి రామదాసు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన పలువురు ప్రవాస వైఎస్ఆర్‌సిపి నేతలు



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ప్రవాసాంధ్రులు

శింగనమల, జనవరి 22 ప్రభాతవార్త

తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయంలో మాజీ ము ఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని పలువురు వై ఎస్ఆర్‌సిపి ప్రవాసాంధ్రులు మ ర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశాన్ని వైసిపి రాష్ట్ర ప్రధా న కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి సమ న్వయం చేశారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై అపార విశ్వాసమే ప్రపంచ వ్యాప్తంగా పార్టీకి లభిస్తున్న మద్దతుకు కారణమన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేసుకోవాలని వారు తెలి పారు. ఈ సమావేశం ఏర్పాటుకు ఆలూరు సాంబశివారెడ్డికి ప్రవాసాం ధ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా (సిడ్నీ) చంద్రమౌళి, న్యూజిలాండ్ (కోకన్వీనర్) ఆనంద్ ఎద్దుల, అడుగు చక్రవర్తి (దుబాయ్) తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15లోగా ఉపాధి హామీ పనులు పూర్తి చేయండి

## - అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం - వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఉపాధి హామీ పై రివ్యూ - మస్టర్ ఆన్ లైన్ సమస్యను త్వరగా పరిష్కరించాలన్న ఎమ్మెల్యే

రామగిరి, జనవరి 22 ప్రభాతవార్త

ఫిబ్రవరి 15వ తేదిలోగా ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా తాజాగా మంజూరైన ఉపాధి హామీ పనులకు సంబంధించి ఆమె సమీక్ష నిర్వహించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్, ఎంపీడీఓలు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం మంజూరైన సి.సి రోడ్లు, బి.టి రోడ్ల పనులు ఎంత వరకు వచ్చాయన్నది ఆరా తీశారు.

మస్టర్స్ ఆన్ లైన్ సమస్య ఉందని.. దాని వలన కొంత జాప్యం జరుగుతోందని చెప్పగా.. వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. కూలీలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఫిబ్రవరి 15నాటికి కేటాయించిన పనులన్నీ పూర్తి చేయాల న్నారు. రికార్డుల్లో ఎక్కడా తప్పిదాలకు అవకాశం



రివ్యూ నిర్వహిస్తున్న దృశ్యం

ఉండకూడ దన్నారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా ఉపాది. హామీ పనులు నియోజ కవర్గం లో జరుగుతున్నాయన్నారు. ఓ వైపు కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు ఇంకో వైపు అభివృద్ధి కార్యక్రమాలు కూ డా ముందుకు సాగుతున్నాయన్నారు.

# ప్రాచీనమైనది..బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయం..!

## - రేపటి నుంచి ఆలయంలో కొనసాగనున్న రథసప్తమి పర్వదిన వేడుకలు - 24 గోపూజ, కలశ ప్రతిష్టాపన, హోమాలు, అష్టావధాన సేవలు - 25న ఛాయా ఉషా సమేత సూర్యనారాయణస్వామి కళ్యాణ మహోత్సవం



బూదగవి గ్రామంలోని చోళ రాజుల కాలంనాటి సూర్య నారాయణస్వామి ఆలయం



సూర్యనారాయణస్వామి మూలవిరాట్



రామలింగేశ్వరస్వామి మూలవిరాట్ దృశ్యం

ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త

చోళరాజుల కాలం 13వ శతాబ్ద ంలో నిర్మితమైన, రాష్ట్రంలోనే 2వది గా, దక్షిణ భారతదేశంలో 3వదిగా ప్రసిద్ధి చెందిన ఉర వకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెల సిన సూర్య నారాయణస్వామి ఆలయంలో విశ్వావసునామ సంవత్సరం మాఘ శుద్ధ రథసప్తమి పర్వదిన వేడుకలు ఈనెల 24వ తేదీ షష్టి నుండి ప్రారంభం కానున్నాయి. జిల్లా నుండే కాకుండా ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల నుండి పెద్దఎత్తున తరలివచ్చే భక్తు లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా 24న శనివారం కలశస్థా పన, మహాగణపతి, నవగ్రహ, మృత్యుంజయ మూల మంత్ర హోమాలు, మంత్రపుష్పం, అష్టావధానసేవ కార్యక్రమాలు జరుగను న్నాయి. 25న ఆదివారం రథసప్తమి రోజు ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు షోఢశోపచార పూజ, ఈశ్వరునికి పంచామృతా భిషేకం, అష్టోత్తర శత క్షీర కుంభాభిషేకం, సూర్యు నికి మహాసౌరపూర్వక అరుణ రుద్రాభిషేకం, మహా మంగళ హారతి, ఛాయాఉష సమేత సూర్ యనారాయణ స్వామివార్ల కళ్యాణ మహోత్సవం జరుగునుంది. అనంతరం మహాగణపతి, నవగ్రహ, మృత్యు ంజయ, అయుష్య, రుద్రస్వాహాకార, మహాసౌర పూర్వక, అరుణ, దుర్గా హోమాలు జరుగనున్నాయి.

**ఆలయ విశిష్టత :** ప్రపంచంలోనే దక్షిణాభిముఖముగా ఉన్న ఏకైక సూర్య దేవాలయముగా చరిత్రకారులు చెబుతున్న ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదని చెబుతారు. శాస్త్ర ప్రమాణముగా దక్షిణ దిక్కు అధిపతి అయిన తన కుమారుడు యమదేవుడు కావున ఈ దేవాలయంలో పూజా, యజ్ఞ సూర్యన మస్కా రములు చేసినా లేదా చేయించినా అపమృత్యుభయము తొలగిపోయి సర్వ రోగములు నయమవడం జరుగుతుందని చెబుతారు. సూర్య భగవానుడు దక్షిణ దిక్పాల కుడైన తన కుమారుడు యమధర్మరాజును చూచుచున్నందున శ్రీ సూర్య నారాయణుని ఆరాధన చేసినట్లైతే స్వామి కృప వలన ఆరోగ్యము, ఐశ్వర్య ము విజయము లభిస్తాయని ప్రతీతి. అంతే కాకుండా ఇక్కడి దేవాల యంలో సూర్యనారా యణస్వామికి తన ముఖ్య శిష్యుడైన రామావధూత హను మంతుడు సాష్టాంగ నమస్కారం చేస్తూ కనిపిస్తుండటం మరో విశేషం గా చెప్పాలి. ప్రపంచ దేశాలకు కలియుగ దైవ ంగా కొలవబడిన సత్యసాయి బాబా ఉరవకొండలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న సమయంలో ఈ దేవాలయానికి ప్రతినిత్యం వచ్చి తన స్వహస్తాలతో అభిషేకాలు, అర్చనలు చేసే వారని చెబుతారు.

# మాజీ మంత్రి రఘువీరా రెడ్డి మహాత్మా గాంధీ సందేశ యాత్ర పాదయాత్ర

మడకశిర టౌన్ జనవరి 22 ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతున్న విద్వేషాలు, యుద్ధ వాతావరణం నేపథ్యంలో మహాత్మా గాంధీ జీ శాంతి మార్గాన్ని, ఆయన ఫిలాసఫీని చాట చెప్పాల్సిన చారిత్రాత్మక ఆవశ్యకత ఏర్పడిందని సిడబ్ల్యూసీ మెంబర్ రఘువీరా రెడ్డి పేర్కొన్నారు.

గురువారం నీలకంఠాపురంలో తన స్వగృ హంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ... ఈ నెల 28, 29, 30 తేదీల్లో నీలకంఠాపురం నుండి హిందూపురం గాంధీ చౌక్ వరకు మహాత్మాగాంధీ సందేశ యాత్ర నిర్వహిస్తున్నట్లు ప్రకటిం చారు.

ఈ యాత్ర ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, కేవలం జాతీయ జెండాతో నిష్పక్షపాతంగా సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. గాంధీ జీని పార్టీలకు అతీతంగా గౌరవించాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలు చేయడం, ఆయన ప్రతిష్టను దెబ్బతీసేలా జరుగుతున్న విష ప్రచారం పట్ల రఘువీరా రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.తన తాత రంగే గౌడ్ , పెదనాన్న శ్రీరామరెడ్డి స్వాతంత్ర్య సమరయోధులని, గాంధీజీ పిలుపుతో దళితుల ఆలయ ప్రవేశం కోసం వారు చేసిన పోరాట స్ఫూర్తితోనే తాను ఈ యాత్ర చేపడుతున్నానని తెలిపారు. జనవరి 30న గాంధీజీ వర్ధంతి సరిగ్గా 78 మందితో కలిసి హిందూపురంలో ఈ యాత్రను ముగిసామన్నారు. నేటి యువతకు, విద్యార్థులకు గాంధీజీ ఆశయాలను వివరించడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గాంధీ మార్గాన్ని అనుసరించేవారు, శాంతిని కాంక్షించే వారు ప్రతి ఒక్కరూ రాజకీయా పార్టీలకు అతీతంగా ఈ యాత్రకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేటీ,శ్రీధర్.మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. డాక్టర్ రవి శంకర్. మండల కన్వీనర్ మంజునాథ్.తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

# పేదలకు 10 వేల ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయండి

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ జనవరి 22 ప్రభాతవార్త

మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పేద ప్రజలకు పదివేల ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. గురువారం జూనియర్ కళాశాలలో ఇంటి పట్టాల స్థల పరిశీలన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలకు చెందిన 10 వేల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున అన్ని మండలాల నుంచి లబ్ధిదారులు తప్పకుండా హాజరై పొజిషన్ కాపీలను పొందవలసిందిగా వారు కోరారు ఇంత పెద్ద ఎత్తున ఇన్ని ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం గతంలో ఎప్పుడూ నిర్వహించలేదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తాము లోకేష్ జన్మదిన ని పురస్కరించుకొని తలపెట్టిన కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త లబ్ధిదారుడు విజయ వంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి గ ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ.రాష్ట్ర కార్య దర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ భక్తర్. మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, కన్వీనర్ నాగరాజు, వైస్ చైర్మన్, లక్ష్మీనరసమ్మ. కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర. మేఘన రమేష్.బలరాం. కార్యదర్శి తిమ్మరాజు. అన్ని అనుబంధ కమిటీ సంఘాల నాయకులు. కూటమి నాయకులు పాల్గొన్నారు.



సభను పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

# రైలు ద్వారా అరటిపండ్ల రవాణాను వీలైనంత త్వరగా ప్రారంభించాలి

## - ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్

అనంతపురం కలెక్టరేట్ జనవరి 22 ప్రభాతవార్త

ప్రభుత్వం నుంచి రీఫర్ కంటైనర్‌కు 10 వేల రూపాయలు ప్రోత్సాహకాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని, ఎగుమతిదారులు రైలు ద్వారా అరటిపండ్ల రవాణాను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రైల్వే ద్వారా తాడిపత్రి నుండి జెఎన్‌పిటి పోర్టుకు అరటి ఎగుమతులను ప్రారంభించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఉద్యాన శాఖ అధికారులు, గుంతకల్లు రైల్వే డివిజన్ అధికారులు, కాన్ కార్ మరియు అరటి ఎగుమతిదారులు, వాటాదారులతో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అరటిపండ్ల ఎగుమతికి సంబంధించి ప్రస్తుత పరిస్థితి మరియు రైలు ద్వారా అరటి రవాణా ప్రధానమైనదని పేర్కొన్నారు. ఇరాన్, ఇరాక్, యుఎఇ మరియు ఇతర మధ్యప్రాచ్య దేశాలకు ఎగుమతి చేయడానికి తాడిపత్రి నుండి జెఎన్‌పిటి పోర్టు వరకు అరటి ఎగుమతులకు సంబంధించి అన్ని ఎగుమతిదారులతో సంభాషించారు. రైలు ద్వారా అరటి రవాణాలో పరిష్కరించాల్సిన అంశాలపై చర్చించారు. అరటి రవాణాకు సంబంధించి ఎగుమతిదారులు మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీలకు విద్యుత్ ఛార్జీలపై ప్రోత్సాహకాలు అవసరమని, రీఫర్ కంటైనర్లను ఛార్జ్ చేయడానికి తాడిపత్రి రైల్వే స్టేషన్‌లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని, రవాణా ఛార్జీలు మరియు ఇతర వాటిపై 50 శాతం తగ్గింపును అందించడం ద్వారా లాజిస్టిక్ ఖర్చులను తగ్గించాలని, ప్రోత్సాహకాలు అందించాలని, డెమరేజ్ ఛార్జీలపై సడలింపు ఇవ్వాలని, షిప్‌మెంట్ కోసం కదలికను తీసుకోవడానికి సమయ షెడ్యూల్‌ను నిర్ణయించడం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏపిఎంబి కన్సల్టెంట్ ధనుంజయ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అరటి ఎగుమతులకు మద్దతు ఇవ్వడానికి చేస్తున్న ప్రయత్నాల గురించి వివరించారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ జెడి దేవమునిరెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, గుంతకల్లు రైల్వే డివిజన్ అధికారులు, కాన్ కార్ మరియు అరటి ఎగుమతిదారులు, వాటాదారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జ్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

# ప్రహసనంగా మారిన ప్రజాభిప్రాయ సేకరణ

## : అనుమతి అడిగింది చందనలో..సభ జరిగింది క్రిష్టిపాడులో - పట్టుమని పదిశాతం కూడా లేని స్థానికులు - మండల సరిహద్దులో నిర్వహించడంలో మర్మమేంటో..!

యాడికి(తాడిపత్రి), జనవరి22, ప్రభాతవార్తః ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజలకు అందుబాటులో సమావేశాన్ని ఏర్పాటు చేసి మెజారిటీ గ్రామస్థుల అభిప్రా యలకు విలువనిచ్చే ఓ బృహ త్తర కార్యక్రమం. యాడికి మం డలం చందన మజారాలోని సర్వే నం. 728పిలో డోలమైట్, స్టీటై ట్ తవ్వకాలకు అనుమతి కోరుతూ మెస్సర్స్ మినరల్స్ అసెట్స్ యజమాని గుం టూరుకు చెందిన కడియాల సత్యనారాయణ చేసుకున్న దరఖాస్తుకు ప్రజాభిప్రాయాన్ని కోరుతూ అధికారులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కానీ ఈ సమావేశాన్ని యాడికి-పెద్దవడుగూరు మండలాల సరిహద్దులోని సర్వే నం.19లో నిర్వహించడం, చందన గ్రామానికి ఈ సమావేశ స్థలం 8.3 కి.మీ దూరంలో ఉండటంతో గ్రామస్థుల హాజరు పట్టుమని పదిశాతం కూడా లేకపోవడం విశేషం. దీంతో సమావేశంలో వ్యక్తమైన ముగ్గురు వ్యక్తుల అభిప్రాయమే చందనలోని 4,300 మంది ప్రజల అభిప్రాయంగా పరిగణించాల్సి వచ్చింది. చందన గ్రామస్థుల కంటే ఎన్జీవోలు, అధికారుల సంఖ్యే ఎక్కువగా కనిపించడం గమనార్హం. ప్రతిపాదిత గని ప్రాంతానికి అర కి.మీ. దూరంలో ఉన్న దైవాలమడుగుకు చెందిన సుబ్బారెడ్డి మాట్లాడుతూ 728పిలో ఎక్కువగా ప్రభావితమయ్యేది తమ గ్రామస్థులేనని, మా గ్రామా నికి ఈ గనుల తవ్వకాలపై ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడం బాధాకర మని, తవ్వకాలకు అనుమతులు పొందే సందర్భంలో గనుల యజమానులు, అధికారులు చెప్పేదొకటి, ఆ తర్వాత అమలుపరచేది మరొక టని, ఇలాంటి దుస్థితిని దూరం చేయాలని తెలిపారు. చందన గ్రామస్థులు రామాంజి నేయులు, రామకృష్ణ మాట్లాడుతూ తమ గ్రామానికి హాని కలగని విధానంలో తవ్వకాలు చేసుకుంటే తమకెలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ ఏ రహస్య ప్రాంతంలోనో నిర్వహించినట్లు ఉండటంతో ఓ ప్రహసనంగా మారిందని కొందరు ఎన్జీవోలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్, యాడికి తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, ఆర్ఐ క్రిష్టప్ప, వీఆర్వోలు నరసింహరాజు, రామదాసు తదితరులు పాల్గొన్నారు.



-ప్రజాభిప్రాయసేకరణలో పాల్గొన్న అధికారులు



తమ గ్రామాభివృద్ధిపై నిర్లక్ష్యం వీడాలంటున్న సుబ్బారెడ్డి



స్థానికుల కంటే స్థానికేతరులే ఎక్కువగా హాజరు

# డిమాండ్ల సాధనకై ఎన్ఎమ్‌యుఏ రిలే నిరాహార దీక్షలు

తాడిపత్రి, జనవరి 22, ప్రభాతవార్తః ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్‌లో అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్ల సాధనకై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. జోనల్ కమిటీ పిలుపు మేరకు తాడిపత్రి డిపోలోని ఉద్యోగులతో ఎన్ఎమ్‌యూఏ అనంతపురం రీజనల్ కార్యదర్శి ప్రతాప్‌నారాయణ ఈ రిలేదీక్షలను ప్రారంభించి ప్రసంగించారు. డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ల పదోన్నతులను న్యాయ ప్రక్రియ ద్వారా చేపట్టాలని, జోనల్‌తో పాటు జిల్లా అధికారుల పరిధిలో ఉన్న అప్పీల్స్ అన్నీ సకాలంలో సానుకూలంగా పరిష్కరించాలనే తదితర 28 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రతాప్ నారాయణ కోరారు. తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి సరైన హామీ లభించేంత వరకు ఈ రిలే దీక్షలను కొనసాగిస్తామని, ఆర్టీసీ ఉద్యోగుల ప్రయోజనాల సాధనకు ఉద్యమాలు కొనసాగిస్తామని ఆ యూనియన్ డిపో సెక్రటరీ కేజీఎన్ బాబు, అధ్యక్షులు మహేష్, రీజనల్ కమిటీ సభ్యులు సుధాకర్, ఉపాధ్యక్షులు కేబీ రంగయ్య తదితరులు అన్నారు. గురువారం నిరాహార దీక్షలో పాల్గొన్న ఉద్యోగులు రాణి, కుమారి, నాగలక్ష్మి, కేకేపీ నాయుడు, దౌలత్, వీబీ రెడ్డి, నాగరంగయ్య, టీఎల్ఎన్ రావు, పెద్దన్న, రాయుడులను ఉపాధ్యక్షులు పీవీ రెడ్డి, సీసీఎస్ డెలిగేట్ మోహన్, షఫీ, నారాయణ, గౌడ్, శశికళలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ రిలే దీక్షల విజయవంతానికి ప్రతి ఉద్యోగి సహకరించాలని వారు కోరారు.



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఏపీపీటీడీ ఉద్యోగులు

# పారిశుధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్ బాలస్వామి

అనంతపురం జనవరి 22 ప్రభాతవార్త

నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను గురువారం కమిషనర్ బాలస్వామి పరిశీలించారు, పర్యవేక్షణ లో భాగంగా సోమనాథ్ నగర్, బళ్ళారి రోడ్, కళ్యాణదుర్గం రోడ్, ఆజాద్ నగర్, రామ్ నగర్ తదితర ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ ఈ సందర్భంగా సోమనాథ్ నగర్ నందు ఇంటి ఇంటి చెత్త సేకరణను కమిషనర్ బాలస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే ఇంటింటికి వచ్చి ప్రతిరోజు చెత్తను సేకరిస్తున్నారా, పారిశుద్ధం బాగా చేస్తున్నారా, తది తర వివరాలను ప్రజ లతో కమిషనర్ బాల స్వామి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో కాయ పరిధి లోని శానిటేషన్ పర్య వేక్షకులు పాల్గొన్నారు




చెత్త సేకరణను పరిశీలిస్తున్న కమిషనర్ బాలస్వామి

# ప్రజాసమస్యల కంటే నాయకుల భజనే ముఖ్యమా..?

## : ఎంపీడీవో తీరుపై ఎమ్మార్పీఎస్ నాయకుల ఆగ్రహం
## : ఎంపీడీవోపై డీపీవోకు ఫిర్యాదుచేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

యాడికి(తాడిపత్రి), జనవరి 22, ప్రభాతవార్తః

మండల పరిధిలోని ఎస్సీ కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించి పరిష్కారం చూపమని కోరుతూ గురువారం వినతి పత్రాన్ని ఇవ్వడానికి వెళ్లిన తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంపీడీవో వీర్రాజుపై ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము వినతి పత్రం ఇవ్వగా ఎంపీడీవో దాన్ని నిర్లక్ష్యంగా తీసుకొని బల్లపై పడేసి ఇక వెళ్లండి. .వెళ్లండి అంటూ చులకన చేసి మాట్లాడటం తమను అవమానించడమేనని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బాలు ఆవేదన వ్యక్తం చేశారు. మేము వచ్చింది మా వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి కాదని, ఎస్సీ కాలనీల్లో పేరుకొని పోయిన సమస్యల పరిష్కారానికి వచ్చామని చెప్పినా పట్టించుకోకుండా బయటికి వెళ్లిపోయారని, చేయి పట్టుకొని బ్రతిమాలడానికి వెళ్లినా చెయ్యి కలపకుండా చీదరించుకొని వెళ్లి పోయారని వారు అసహనం వ్యక్తం చేశారు. ఖద్దరు చొక్కాలు వేసుకొని వచ్చే నాయకుల కోసం ఎంపీడీవో గంటల తరబడి సమయం వెచ్చించిన సందర్భాలను తాము చూశామని, ఎంపీడీవోకు ప్రజా సమస్యల కంటే నాయకులకు భజన చేయడమే ముఖ్యంగా మారిందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బాలు విమర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల ఎదుట ఆయన మాట్లాడుతూ..ప్రజా సమస్యలను మా రాష్ట్ర నాయకులు మందక్రిష్ణ మాదిగ చిత్రం ముద్రించిన లెటర్ హెడ్ మీద రాసిచ్చినప్పటికీ ఎంపీడీవో లెక్కచేయ కపోవడం మా నాయకున్ని కూడా అవమానించడమేనని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాడుతున్న తమ పట్ల ఎంపీడీవో వ్యవహరించిన తీరును నిరసిస్తూ డీపీవో నాగరాజు నాయు డుకు ఫిర్యాదు చేయడమే గాక పీజీఆర్ ఎస్‌లో కూడా ఫిర్యాదు చేస్తామని బాలు తెలిపారు.



- డీపీవో నాగరాజు నాయుడుకు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మార్పీఎస్ బాలు

# హత్య కేసులో నిందితుడు అరెస్టు 24 గంటలలో హత్య కేసులో నిందితుడు అరెస్ట్, డిమాండ్ - నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ ఎన్, జగదీష్

అనంతపురం కలెక్టరేట్ జనవరి 22 ప్రభాతవార్త

అనంతపురంలోని అశోక్ నగర్‌కు చెందిన నిందితుడు సయ్యద్ అల్లా బకాష్ ను గురువారం అరెస్ట్ చేసినట్లు వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు చెప్పారు. జనవరి20వ తేదీ సాయంత్రం తన వ్యక్తిగత పనిమీద స్థానిక మారుతి నగర్‌కు వెళ్లాడు. పని ముగించుకొని రాత్రి సుమారు 7 గంటల సమయంలో రామ్ నగర్ పార్క్ లైన్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్నాడు.అదే సమయంలో అనంతపురంలోని కోవూరునగర్‌కు చెందిన మహమ్మద్ అతావుల్లా కూడా అక్కడ నడుచుకుంటూ వస్తుండగా, వారిద్దరి మధ్య మాటా మాటా పెరిగి వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో మహమ్మద్ అతావుల్లా తన తల్లిని దూషించాడనే కారణంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన అల్లా బకాష్ అతనిని చంపాలనే ఉద్దేశ్యంతో కొద్దిదూరం వెంబడించాడు. రామ్ నగర్ పార్క్ నాలుగు రోడ్ల కూడలిలో రాయి తీసుకొని మహమ్మద్ అతావుల్లా తల వెనుక భాగంపై బలంగా కొట్టాడు. దీంతో అతావుల్లాకు తీవ్ర రక్తగాయం అయ్యి అక్కడికక్కడే కూలిపోయాడు. అనంతరం నిందితుడు సంఘటనా స్థలం నుంచి పరారయ్యాడు.చుట్టుపక్కల వారు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా... గాయపడిన మహమ్మద్ అతావుల్లాను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్స పొందుతూ మహమ్మద్ అతావుల్లా 21 వ తేదీ ఉదయం మృతి చెందాడు. ఈ ఘటనపై అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేశారు. కేసును సీరియస్‌గా పరిగణించిన నాలుగో పట్టణ ఇన్స్పెక్టర్ ఎన్. జగదీష్ , సబ్ ఇన్స్పెక్టర్ కె. ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో స్థానిక రామ్ నగర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న శ్రీ అభయ అంజనేయ స్వామి ఆలయ ముఖద్వారం సమీపంలో నిందితుడు అల్లా బకాష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించగా కోర్టు ఉత్తర్వులు మేరకు జైలు పంపారని సిఐ జగదీష్ చెప్పారు.



నిందితున్ని అరెస్టు చూపుతున్న దృశ్యం

# సి ఎస్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ జనవరి 22 ప్రభాతవార్త

ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం మధ్యాహ్నం ప్రజా సానుకూల అవగాహన, సీసీ టీవీ ల ఏర్పాటు, మహిళలపై నేరాలు, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ల అప్లోడ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత స్పెషల్ సీస్ లు, కార్యదర్శులు తదితర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గారు సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంఛార్జి జిల్లా కలెక్టర్ సి. విష్ణు చరణ్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి ఖుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడి రామసుబ్బయ్య, జిల్లా ప్రోహిబిషన్ అధికారి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త ఇంచార్జ్ కలెక్టర్ సి, విష్ణు చరణ్